## గౌరవనీయ న్యాయమూర్తి డా.శ్రీ.షమీమ్

## సి.ఎం.ఎ.నెంబరు.445/2016

తీర్పు:

మృతుడు బోడిరెడ్డి బాబు రావు మృతిపై ఇవ్వబడిన రూ.4,00,000/- ల పరిహారముపై, వ్యాజ్యము నడచిన కాలమునకు వడ్డీ ఇవ్వకుండా, సికింద్రాబాద్, వద్ద గల సికింద్రాబాద్ బెంచి,(సంక్షిప్తముగా "బెంచి") రైల్వే క్లెయిముల ట్రిబ్యునల్, ఓ.ఏ.ఎ.నెం.21/2003లో తేది.19-06-2015 నాటి ఉత్తర్వు పై, 1987,రైల్వే క్లెయిముల ట్రిబ్యునల్ చట్టము సెక్షన్ 23 క్రింద ప్రస్తుత సివిల్ మిస్లేనియస్ అప్పీలు వేయబడినది.

2. అప్పీలు దారులు- దరఖాస్తుదారుల కోసం విద్యావంతుడైన న్యాయవాదిని, ప్రతివాది/రైల్వే శాఖ స్టాండింగ్ కౌన్సిల్ వాదనలు విినాము మరియు సాక్ష్యములు పరిశీలించబడినవి.

3. దరఖాస్తు తేది నుండి, అవార్డు తేది వరకు, సంవత్సరమునకు 9% వడ్డీని ట్రిబ్యునల్ ఇవ్వవల్సియుండెనని, అప్పీలుదారులు- దరఖాస్తు దారుల, విద్యావంతుడైన న్యాయవాది ప్రతివాదన చేసెను మరియు అప్పీలును అనుకూలముగా పరిష్కరించవలెనని ప్రార్థించెను.

4. మరో ప్రక్క, ప్రస్తుత పరిస్థితులలో, దరఖాస్తుదారులు, కోరినట్లుగా, సంవత్సరానికి 9% వడ్డీ కొరకు దరఖాస్తు దారులు అర్హులు కారనియు మరియు అప్పీలును కొట్టివేయవలెనని, ప్రతివాది-రైల్వే శాఖ న్యాయవాది ప్రార్థించెను.

5. ఇరు పక్షముల విద్యావంతులైన న్యాయవాదులు చేసిన నివేదనల దృష్ట్యా, నిర్ణయము కొరకు వెలువడు ముఖ్యాంశము:

> *"ప్రార్థించినట్లుగా, క్లెయిమ్ దరఖాస్తు వేసిన తేది నుండి అవార్డు ఇచ్చిన తేది వరకు, 9% సాలుసరి వడ్డీకి దరఖాస్తు దారులు/అప్పీలుదారులు అర్హులై ఉన్నారా?"*

**6. ముఖ్యాంశము:-**

రికార్డులోని సాక్ష్యమును పరిశీలించిన మీదట రూ.4,00,000/-ల పరిహారమును ట్రిబ్యునల్ ప్రసాదించినది, మరియు ఆ మేరకు ఆ ఉత్తర్వు అంతిమమైనది. క్లెయిమ్ దరఖాస్తు యధాస్థితికి తేబడిన తేది.17-12-2013 నుండి అవార్డు తేది వరకు సంవత్సరమునకు 6% మరియు ఆ తరువాత సంవత్సరమునకు, పొందు వరకు 9% వడ్డీని పరిహారము పై ఇచ్చేను.

7. రికార్డులోని సాక్ష్య పత్రముల ప్రకారం, క్లెయిమ్ దరఖాస్తు 06-01-2003న వేయబడినది. అప్పీలుదారులు క్లెయిమ్ దరఖాస్తును శ్రద్ధగా కొనసాగించలేదు మరియు కోర్టులో హాజరు కాని కారణాలుపై అది కొట్టి వేయబడెను. ఆ తరువాత, దరఖాస్తు దారుల,

దరఖాస్తుపై, అశ్రద్ధ కారణముగా కొట్టివేయబడిన ఉత్తర్వు రద్దు చేయబడెను మరియు 17-12-2013న క్లెయిమ్ దరఖాస్తు పునరుద్ధరించబడినది. దరఖాస్తు దారుల యొక్క లోపముల కారణముగా,వ్యాజ్యము నడిచిన కాలమునకు 17-12-2013 వరకు వడ్డీ ప్రదానము చేయలేదు. కోర్టుకు హాజరు కాని కారణముపై క్లెయిమ్ దరఖాస్తు కొట్టివేయబడుటకు, దరఖాస్తు దారులు వారే భాధ్యులు కేసును శ్రద్ధగా అనుసరించనందు వలన, ఉత్తర్వులో పేర్కొన్నట్లుగా కొంత కాలానికి *వడ్డీ తిరస్కరించుటలో* ట్రిబ్యునల్ సమర్ధనీయమైనదేనా.

అందులో ఏ బలహీనత లేదు. అప్పీలులో విశిష్టతలు లేవు మరియు అది కొట్టి వేయబడుటకు అర్హమైనదే.

8. ఫలితంగా అప్పీలు కొట్టివేయబడినది.ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వులు లేవు..ఈ అప్పీలులో, ఇతర పిటిషన్లు ఏవైనా పెండింగులో ఉన్నట్లైతే అవి ముగించబడినవి.

________________

**న్యాయమూర్తి, డా.షమీమ్ అక్తర్**

తేదీ.20.11.2018